## కేంద్రమంత్రిని కలిసిన నరేశ్‌కుమార్



కేంద్ర మంత్రితో నరేశ్‌కుమార్

బచ్చన్నపేట, అక్టోబర్ 13 : కేంద్ర హోం శాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్‌మిశ్రాను శనివారం వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. న్యూఢిల్లీలో మంత్రిని ఫౌండేషన్ బృందంతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఇటీవల వరల్డ్‌బుక్‌ఆఫ్ రికార్డ్స్ సర్వీసు ఎక్సలెన్సీ అవార్డు పొందిన విషయాన్ని తెలుసుకుని ఆయన నరేశ్‌కుమార్‌ను అభినందించారు. నవంబర్ 14న వాస్విక్ ఫౌండేషన్ నాలుగో వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా ఈ సందర్భంగా మంత్రిని ఆహ్వానించామని నరేశ్ తెలిపారు. ఈ మేరకు తప్పక వస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు హేమంత్‌కుమార్, శివ, ఇంటలిజెన్స్ బ్యూరో అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'పాడి సంపదను కాపాడుకోవాలి'

జనగామ రూరల్, అక్టోబర్13 : రైతులు పాడి సంపదను కాపాడుకోవడం కోసం ప్రభుత్వం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్ తెలిపారు. మండలంలోని సిద్దెంకి గ్రామంలో శుక్రవారం పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ పాడి రైతులు సరైన సమయంలో పశువుల ఎద లక్షణాలు గుర్తించి గోపాల మిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలన్నారు. గర్భాశయాలలో వచ్చే వ్యాధుల గురించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అదేవిధంగా దూడలకు నట్టల నివారణ మందులు ప్రతినెల వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో 57పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, నాలుగు పశువులకు కృత్రిమ గర్భధారణ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏడీ నర్సయ్య, మండల పశువైద్యుడు శ్రీకాంత్, డీఎల్‌డీఏ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, గోపాల మిత్ర జిల్లా సూపర్‌వైజర్ జైపాల్‌రెడ్డి, వీఎల్‌వో నరేందర్, సిబ్బంది నజీర్, గోపాల మిత్రలు హరి, హరిబాబు, నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ఆర్టీసీ దసరా ఆఫర్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 13 : దసరా పండుగ నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే ప్రయాణికులకు టీఎస్ ఆర్టీసీ నగదు బహుమతులు ప్రకటించినట్లు జనగామ డిపో మేనేజర్ వీ జ్యోత్స్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21, 22, 23 తేదీలతోపాటు 28, 29, 30 తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే 110మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి రూ.11లక్షల నగదు బహుమతులను సంస్థ అందజేయనుందని డీఎం జ్యోత్స్న తెలిపారు. వరంగల్ రీజియన్ పరిధిలో ఐదుగురు మహిళలు, ఐదుగురు పురుషులను లక్కీ డ్రా కోసం ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున నగదు బహుమతి అందజేస్తారన్నారు. దీని కోసం పైన పేర్కొన్న తేదీల్లో ప్రయాణికులు బస్సు దిగిన తర్వాత, తమ టికెట్ వెనకాల ఆధార్ కార్డులో ఉన్న విధంగా వారి పేరు, చిరునామా, ఫోన్ నంబర్ రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సుల్లో టికెట్‌ను వేయాలని డీఎం జ్యోత్స్న సూచించారు.



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# అభివృద్ధిలో పోటీ పడాలి

- 16న నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి
- పొన్నాల లక్ష్మయ్య సేవలను వినియోగించుకుంటాం..
- బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెట, అక్టోబర్ 23 : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధితోపాటు చేసిన సేవతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటీ పడాలని బీఆర్‌ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్‌లో ఈ నెల 16న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు సన్నద్ధం చేసేందుకు నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రాజయ్యతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జనగామ ప్రాంతం ఎంతో కీలకంగా వ్యవహరించిందని తెలిపారు. జనగామ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులతో పోటీ పడాలని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలను 2014, 2018 శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ విశ్వసించలేదని గుర్తుంచుకోవాలని అన్నారు. పొన్నాల లక్ష్మయ్య ఎన్నో ఏళ్లు కాంగ్రెస్‌కు సేవ చేశారని, అలాంటి వారిని విస్మరించారనే బాధతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారని అన్నారు. పొన్నాల లక్ష్మయ్యను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్నామని, వారి సేవలను కూడా వినియోగించుకుంటామని తెలిపారు. ఈ నెల 16న సీఎం కేసీఆర్ జనగామ నిర్వహించే భారీ బహిరంగ సభకు ఊరూరా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. పార్టీ నాయకులకు తప్పక గుర్తింపు ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. ఎవరికి వర్గాలు లేవని, కేవలం అందరం గులాబీ జెండా కింద పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు, నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు రామిని శివరాజ్, ఆమెడపు కమలాకర్‌రెడ్డి, కల్యాణం మురళి, మంకెన ఆగిరెడ్డి, ముప్పిడి ప్రతాప్, కున్సోత్ జయరాంనాయక్, భూక్యా రవి, మంగనీయ, లాలు, కిరణ్‌నాయక్, వివిధ అనుబంధ సంఘాల సభ్యులు, గ్రామ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## 'పల్లా'ను కలిసిన ముదిరాజు నాయకులు

జనగామ రూరల్, అక్టోబర్13 : ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, జిల్లా మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చీఫ్ ప్రమోటర్ నీల రాజు, డైరెక్టర్లు శంకర్, నిమ్మల స్వామి, లింగం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ముదిరాజులు బీఆర్‌ఎస్ పార్టీకి అండగా ఉంటారని, ప్రభుత్వం నుంచి వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు.



ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షుడు గట్టయ్య



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య

## డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 13 : జనగామ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, మహిళా అధ్యాపకులు కలిసి సంప్రదాయ పద్ధతిలో లయబద్ధంగా బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో పూసే తీరొక్క పూలను దేవతగా కొలిచే సంస్కృతి ఒక్క తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. పూల పండుగ వెనకాల ఉన్న సైంటిఫిక్ అంశాలను విద్యార్థులకు వివరించారు. బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో 'మేరీ దేశ్ మేరీ మాటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు తమ స్వగ్రామాల నుంచి సేకరించిన మట్టిని, ధాన్యాన్ని కలశంలో కలిపి యాత్ర పూర్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాలువ శ్రీనివాస, ఏవో సులేమాన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రవిప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేశ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు అనగాని శ్రీనివాస్, తూడి వెంకట్‌రెడ్డి, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌గౌడ్, పీ శైలజ, పీడీ డాక్టర్ కల్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలి
- విలేకరుల సమావేశంలో ఎంపీపీ కళింగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మేకల కళింగరాజు, నాయకులు

జనగామ రూరల్, అక్టోబర్ 13 : ఈనెల 16న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఎన్నికల సభను విజయవంతం చేయాలని ఎంపీపీ మేకల కళింగరాజు పార్టీ శ్రేణులు, అభిమానులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డ అయిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అవాకులు, చవాకులు పేల్చడం సహించమన్నారు. పల్లాపై స్థాయిని మించి ఆరోపణలు చేస్తున్న వారి స్థానం ఏంటో తెలుసుకోవాలన్నారు. జనగామ ప్రాంతాన్ని సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్‌లాగా అభివృద్ధి చేయడం కోసం అధిష్టానం ఆయన అభ్యర్థిత్వం ఖరారు చేసిందన్నారు. పల్లాను డీ కొనే నాయకుడు ప్రతిపక్షాలకు లేకపోవడంతో ఇప్పుడు ఆయనపై దూషణలు చేస్తున్నారని ఆరోపించారు. ఈప్రాంతంపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తి పల్లా అని, అనేక ప్రాంతాల్లో ఉద్యమాలు చేసిన ఆయన ఉద్యమాల గడ్డపై నిలబడుతున్నారని అందుకే కొందరికి మింగుడుపడటం లేదన్నారు. ఈనెల 16న జరిగే సీఎం ఎన్నికల బహిరంగ సభలో తెలంగాణ భవిష్యత్ ఎలా ఎంటుందో తెలియజేస్తారని చెప్పారు. పేదలు, నిరుపేదల కోసం అనేక పథకాలు పార్టీ మేనిఫెస్టోలో ఉంటుందన్నారు. జనగామ సభను లక్ష మందితో నిర్వహించడానికి ప్రతి గ్రామం నుంచి భారీగా తరలిరావాలన్నారు. పల్లా గెలుపు మెజార్టీ రేపటి సభతోనే తెలుస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ఇప్పటికే సభ కోసం ప్రజాప్రతినిధులు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు బానోత్ జయరాం, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండీ. పాషా, నాయకులు కొమ్ము జగదీశ్, తేజావత్ వినోద్, బానోత్ వెంకటేశ్, రెడ్డబోయిన బాలస్వామి, డానియల్, పడిగాల సుధాకర్, రాజు, యాకయ్య పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సోషల్ ఆడిట్ పూర్తి

దేవరుప్పుల, అక్టోబర్ 13 : దేవరుప్పుల మండలంలో 3-10-23 నుంచి 12-10-23 వరకు జరిగిన ఉపాధిహామీ పనులకు మండల స్థాయి సోషల్ ఆడిట్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు గదిలో శుక్రవారం జరిగింది. వారం రోజులుగా గ్రామాల్లో సోషల్ ఆడిట్ బృందాలు నిర్వహించిన తనిఖీని మండల స్థాయిలో సమీక్షించారు. ఈ మండల స్థాయి సమీక్షకు అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్ హాజరుకాగా గ్రామాల వారీగా బృందాలు చేసి సామాజిక తనిఖీని పనుల వారీగా ఒక్కొక్కటి అడిగి రికార్డు చేయడంతో ఆడిట్ పూర్తి అయ్యింది. ఏపీవో నాగేశ్వర్‌రావు డీపీసీ సంధ్య, స్టేట్ రీసోర్స్‌పర్సన్ భద్రు, ఎంపీడీవో ఉమామహేశ్వర్, అంబుడ్స్‌మెన్ రాజు, ఉపాధిహామీ ఏపీవో శ్రీనివాస్, ఈసీలు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, డీఆర్పీలు, వీఆర్పీలు పాల్గొన్నారు.



సోషల్ ఆడిట్‌లో పాల్గొన్న అధికారులు